మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 140
పేజీలు : 3

గురువారం
18.12.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**టి మీడియా,డిసెంబర్ 17, హైదరాబాద్:** ఐదు రోజుల పర్యటన నిమిత్తం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం హైదరాబాద్ చేరుకున్నారు. హకీంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతి ముర్ముకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు ఉన్నారు. శ్రీతాకాల విడిది కోసం నగరానికి వచ్చిన ముర్ము బోలారంలోని రాష్ట్రపతి నిలయంలో ఉంటారు. తన పర్యటన సందర్భంగా, రాష్ట్రపతి డిసెంబర్ 19న పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభిస్తారు. ఈ సదస్సును తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) హైదరాబాద్‌లో నిర్వహిస్తోంది మరియు ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ల అధిపతులు పాల్గొంటారు. డిసెంబర్ 20న, రాష్ట్రపతి బ్రహ్మ కుమారీస్ శాంతి సరోవర్ తన 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న 'భారతదేశం శాశ్వత జ్ఞానం: శాంతి, ప్రగతికి మార్గాలు' అనే సదస్సులో ప్రసంగించనున్నారు.

# కాంగ్రెస్ హవా

### మూడో విడతలోనూ భారీగా సర్పంచ్ స్థానాలు కైవసం

### -2219 పైగా స్థానాలకు పైగా విజయం

### చంద్రబాబు గెలుపు





**మీడియా,డిసెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇప్పటివరకు (రాత్రి 10:30గంటల వరకు వచ్చిన సమాచారం మేరకు) ప్రకటించిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు కు 2219పైగా సర్పంచి స్థానాల్లో విజయాలను తమ ఖాతాలో వేసుకున్నారు. భారత రాష్ట్ర సమితి మద్దతుదారులు 1147 బీజేపీ మద్దతుదారులు 240 స్థానాల్లో గెలుపొందారు. 488స్థానాల్లోఇతరులువిజయంసాధించారు. పంచాయతీ పోలింగ్ ముగిసే సమయానికి 80.78శాతం ఓటింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. ,752 గ్రామ పంచాయతీలు, 28,410 వార్డుల్లో ఎన్నికలు జరిగాయి. సర్పంచ్ పదవి కోసం 12,652 మంది, వార్డు మెంబర్లుగా 75,725 మంది పోటీ . మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమైంది. ఓటుహక్కును వినియోగించుకునేందుకు పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్? కేంద్రాలకు క్యూ కట్టారు. ఉపాధి కోసం నగరాలు, పట్టణాల్లో ఉన్న ఓటర్లు స్వస్థలాలకు వచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను అధికారులు పర్యవేక్షించారు. ఒక్క ఓటుతో సుల్తానాబాద్ మం. దుబ్బపల్లిలో సర్పంచ్ విజయంపెద్దపల్లి: ఒక్క ఓటుతో సుల్తానాబాద్ మం. దుబ్బపల్లిలో సర్పంచ్ విజయందుబ్బపల్లి సర్పంచ్‌గా బీఆర్ఎస్ మద్దతుదారు ఉమ్మంతల శోభ విజయంపెద్దపల్లి జిల్లా: ఉమ్మంతల శోభకు వచ్చిన ఓట్లు 213. ఖమ్మం జిల్లా: పెనుబల్లి మండలం భవన్నపాలెంలో ఉద్రిక్తత

**ఖమ్మం జిల్లా:** పెనుబల్లి మండలం భవన్నపాలెంలో40 ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ మద్దతుదారు కృష్ణకుమారి విజయపోలింగ్, లెక్కింపులో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ నేతల ఆరోపణవార్డు స్థానాలు కాంగ్రెస్ మద్దతుదారులే ఎక్కువగా గెలిచారని వాదనరిగ్గింగ్ జరిగిందంటూ కౌంటింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ధర్నాలెక్కింపు కేంద్రానికి చేరుకున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్. ఖమ్మం జిల్లా: పెనుబల్లి సర్పంచ్‌గా తల్లిపై కుమార్తె విజయంతల్లి తేజావత్ సామ్రాజ్యంపై బీఆర్ఎస్ మద్దతుదారు బానోత్ పాపా విజయం.

**భద్రాద్రి:** జూలూరుపాడు మండలం గుండ్లరేవులో జగన్‌పై చంద్రబాబు గెలుపుగుండ్లరేవు సర్పంచ్‌గా జగన్(బీఆర్ఎస్)పై గెలిచిన చంద్రబాబు(కాంగ్రెస్). రాళ్లతో దాడి చేసుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్

**నల్గొండ:** నేరేడుగొమ్ము మండలం ధర్మరేక్య తండాలో ఘర్షణధర్మరేక్య తండా సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుదారు శ్రీను గెలుపుపోలింగ్ కేంద్రం వద్ద బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి కుమార్తెపై దాడిరాళ్లతో దాడి చేసుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాలు, పలువురికి గాయాలుమంచిర్యాల: జైపూర్ మండలం మిట్టపల్లిలో ఆగిన కౌంటింగ్దొంగ ఓట్లు వేశారంటూ పోలింగ్ కేంద్రం ముందు బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనఆందోళనలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్. వరికోల్‌లో ఉద్రిక్తతహనుమకొండ: నడికుడ మండలం వరికోల్‌లో ఉద్రిక్తతబీఆర్ఎస్ నేతలు దొంగ ఓట్లు వేయించారని కాంగ్రెస్ నేతల ఆరోపణకౌంటింగ్‌ను

మిగతా 4లో..




## ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత

### పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్

**టి మీడియా, డిసెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో :** ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కీలక తీర్పు వెలువరించారు. ఆయన ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను కొట్టేశారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని స్పీకర్ తెలిపారు.
బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు స్పష్టం
ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాలు చూపలేకపోయారని స్పీకర్? ప్రసాద్ కుమార్ అన్నారు. వారంతా సాంకేతికంగా బీఆర్ఎస్‌లోనే ఉన్నట్లు స్పష్టం చేస్తూ అరికెపూడి గాంధీ, మహిపాల్‌రెడ్డి, తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రకాశ్‌గౌడ్ అనర్హత పిటిషన్లను కొట్టేశారు.

**ముగ్గురి ఎమ్మెల్యేలకు సంబంధించి గురువారం తీర్పు**

మొత్తం పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేశారు. ఇందులో ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి చేశారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్?పై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్?ఎస్? సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈ నెల 19న మరోమారు విచారణ జరగనుంది. 8 మందికి సంబంధించి విచారణ పూర్తి చేసిన గడ్డం ప్రసాద్ కుమార్ ఇవాళ ఐదుగురికి సంబంధించి తీర్పు ఇచ్చారు. కాలే యాదయ్య, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్ కుమార్‌కు సంబంధించి గురువారం తీర్పు ఇవ్వనున్నారు.

**అసలేం జరిగింది**

పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావు, రాజేంద్రనగర్ నుంచి టి.ప్రకాష్ గౌడ్, బాన్సువాడ నుంచి పోచారం శ్రీనివాస్ రెడ్డి, చేవెళ్ల నుంచి కాలే యాదయ్య, జగిత్యాల నుంచి డాక్టర్ సంజయ్ కుమార్, గద్వాల నుంచి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, శేరిలింగంపల్లి నుంచి ఆరెకపూడి గాంధీ, పటాన్ చెరు నుంచి జి.మహిపాల్ రెడ్డి ఉన్నారు. ఈ పది మందిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై స్పీకర్ సకాలంలో స్పందించి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు.

మిగతా 4లో..

## శ్రీచరణికి ఏపీ సర్కార్ భారీ నజరానా

### -రూ. 2.5 కోట్ల చెక్‌తోపాటు ఉద్యోగం

**టి మీడియా, డిసెంబర్ 17, అమరావతి:** క్రీడారంగంలో రాణిస్తున్న యువ ప్రతిభకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అండగా నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన యువ మహిళా క్రికెటర్ శ్రీచరణికి రాష్ట్ర ప్రభుత్వం తరపున భారీ ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేశారు. రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం నాడు శ్రీచరణిని సత్కరించి, రూ. 2.5 కోట్ల చెక్‌ను అందజేశారు. టీమిండియా అండర్-19 మహిళల జట్టు టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించిన వారిలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీచరణి ఒకరు. ఈ ఘనత సాధించినందుకు గాను గతంలో ప్రభుత్వం ఆమెకు నగదు ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. ఆ హామీని నెరవేరుస్తూ, ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రి నారా లోకేష్ ఆమెకు ఈ రివార్డును అందజేశారు. కడప జిల్లాకు చెందిన శ్రీచరణి అంతర్జాతీయ క్రికెట్‌లో రాణిస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. ఆమె ప్రతిభను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భారీ ప్రోత్సహకాలు ప్రకటించింది. రూ.2.5 కోట్ల మేర




నగదు ప్రోత్సాహంతో పాటు విశాఖలో 500 గజాల విస్తీర్ణం గల ఇంటి స్థలాన్ని కేటాయించింది. డిగ్రీ పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్-1 హోదా ఉద్యోగాన్ని కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.

**మంత్రి నారా లోకేష్ ఏమన్నారంటే..**

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "తెలుగు అమ్మాయి అంతర్జాతీయ స్థాయిలో రాణించడం మన రాష్ట్రానికి గర్వకారణం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. శ్రీచరణి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలి," అని ఆకాంక్షించారు. ఈ నగదు ప్రోత్సాహకం ఆమె భవిష్యత్ శిక్షణకు, క్రీడా అవసరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఇంతటి భారీ ప్రోత్సాహకం లభించడం పట్ల శ్రీచరణి, ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తమకు అండగా నిలిచినందుకు మంత్రి లోకేష్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో భారత సీనియర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి మరింతగా రాణిస్తానని శ్రీచరణి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, క్రీడా శాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ట్రెజరర్ డి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బుర్కా ధరించనందుకు భార్య, ఇద్దరు బిడ్డలను చంపి

## ఇంట్లోనే బొందతీసి పాతిపెట్టి



**టి మీడియా, డిసెంబర్ 17 , షామ్లీ :** బుర్కా ధరించలేదని ఓ వ్యక్తి తన భార్య, ఇద్దరు బిడ్డలను దారుణంగా హత్య చేశాడు. ఆపై వారి మృతదేహాలను ఇంట్లోనే బొందతీసి పాతిపెట్టాడు. ఉత్తరప్రదేశ్ లోని షామ్లీ జిల్లా లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ హత్యలు జరిగి వారం రోజులు కాగా తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. షామ్లీ జిల్లాకు చెందిన ఫరూక్, తాహిరా (35) ఇద్దరూ భార్యాభర్తలు. వారికి షరీన్ (14), అఫ్రీన్ (6) అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారం రోజుల క్రితం డబ్బుల విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. దాంతో తాహిరా తన పుట్టింటికి వెళ్లిపోయింది. అయితే తన భార్య బురా? ధరించకుండా పుట్టింటికి వెళ్లడం ద్వారా తన పరువు తీసిందని ఫరూఖ్ ఆగ్రహం పెంచుకున్నాడు. ఈ క్రమంలో అత్తగారింటికి వెళ్లి భార్యను పుట్టింటికి తీసుకొచ్చాడు. రాత్రి సమయంలో భార్య తాహిరాను, కుమార్తెలు షరీన్, అఫ్రీన్‌లను తుపాకీతో కాల్చి దారుణంగా హతమార్చాడు. ఆపై ఇంట్లోనే బొందతీసి ముగ్గురినీ ఆ బొందలో పాతిపెట్టాడు. వారం రోజులైనా తాహిరా ఆమె పిల్లలు కనిపించకపోవడంతో స్థానికులు విషయాన్ని గ్రామపెద్ద దృష్టికి తీసుకెళ్లారు. దాంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు తాహిరా పుట్టింటి వారిని ఆరా తీయగా తమవద్దకు రాలేదని చెప్పారు.

మిగతా 4లో..



### ప్రధాని మోదీకి ఇథియోపియా

## అత్యున్నత పురస్కారం

**టి మీడియా, డిసెంబర్ 17 , ఇథియోపియా :** ఇథియోపియా లో పర్యటిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ కి అపూర్వ గౌరవం దక్కింది. అక్కడి ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పురస్కారం 'గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా' తో సత్కరించింది. అడీస్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇథియోపియా ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ.. ప్రధాని మోదీని అవార్డుతో సత్కరించారు. ప్రధాని మోదీ జోర్డాన్ పర్యటనను ముగించుకొని మంగళవారం ఇథియోపియా రాజధాని అడీస్ అబాబాకు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు ఇథియోపియా ప్రధాని డాక్టర్ అబి అహ్మద్ అలీ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పరస్పరప్రయోజనకరమైన విస్తృతస్థాయి ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. అంతకుముందు జోర్డాన్



### ఎన్‌కౌంటర్.. కబడ్డీ ప్లేయర్

## హంతకుడి హతం

**టి మీడియా, డిసెంబర్ 17 , మొహాలీ :** పంజాబ్ లోని మొహాలీ సిటీలో రెండు రోజుల క్రితం కబడ్డీ ప్లేయర్ ను హత్య చేసిన హంతకుడు బుధవారం పోలీసులతో జరిగిన ఎన్‌కౌంటర్) లో హతమయ్యాడు. హంతకుడి కోసం గాలిస్తున్న పోలీసులకు అతడు తారసపడటంతో లొంగిపొమ్మని ఆదేశించారు. కానీ అతడు పోలీసులపైకి కాల్పులు జరిపి తప్పించుకునేందుకు ప్రయత్నించగా.. పోలీసులు ఎదురుకాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతడు హతమయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. రెండు రోజుల క్రితం కన్వర్ దిగ్విజయ్ సింగ్ అలియాస్ రాణా బాలచౌరియా అనే 30 ఏళ్ల కబడ్డి ప్లేయర్ హత్యకు గురయ్యాడు. మొహాలీలోని బెద్వా స్పోర్ట్స్ క్లబ్‌లో అతడు ఒక ప్రైవేట్ టోర్నీలో ఆడుతుండగా ముగ్గురు దుండగులు అతడి దగ్గరకు వెళ్లారు.

మిగతా 4లో..

### తెలంగాణలో లింకు

## ఆంధ్రాలో బట్టబయలు

### - డ్రగ్ అల్ఫజూలం లభ్యం

**టి మీడియా, డిసెంబర్ 17, గద్వాల:** తెలంగాణలోని గద్వాలలో కల్లులో అల్ప్రాజోలం అనే నిషేధిత మందును కలిపి విక్రయిస్తున్నట్లు.. జనం ఆ కల్లును సేవిస్తున్నట్లు నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులకు సమాచారం అందింది. అక్కడ జరిపిన విచారణలో.. ఈ నిషేధిత డ్రగ్ అల్ఫజూలం.. నంద్యాల జిల్లా నందికొట్కూరులోని ఓ ప్రైవేటు దుకాణ సముదాయంపై తయారవుతున్నట్లు సమాచారం అందింది. ఆ వెంటనే వెళ్లిన అధికారులు.. డ్రగ్స్ తయారు చేస్తున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు స్థానికంగా మంచి విద్యావంతుడు కాగా, మరొకరు గుంటూరుకు చెందిన యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు కంటిన్యూగా విచారించారు. నిషేధిత అల్ప్రాజూలం డ్రగ్ రెండు కిలోల పౌడర్ని ,తయారీ వస్తువులను, నిందితులైన ఇద్దరు యువకులను తీసుకొని వెళ్ళిపోయారు. స్వాధీనం చేసుకున్న పౌడర్ విలువ ఆరు లక్షల ఉంటుందని సమాచారం. పట్టుబడిన ఇద్దరు యువకులు ఆన్లైన్లో రసాయనాలు తెప్పించుకొని ఈ నిషేధిత డ్రగ్ తయారు చేస్తున్నట్లు తేలింది. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సుమారు పదివేల కిలోల వరకు ఈ డ్రగ్ విక్రయించినట్లు నార్కోటిక్స్ అధికారుల విచారణలో వెల్లడయింది. వీటితో చాక్లెట్లు సైతం తయారుచేసి పరిచయమైన వారికి అమ్ముతున్నట్లు కూడా తేలింది. కొందరు విద్యార్థులకు సైతం ఈ డ్రగ్స్ తయారీని నేర్పించి ఉండవచ్చని నార్కోటిక్స్ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నిషేధిత



డ్రగ్స్ ఎక్కడెక్కడ విక్రయించారు, ఎవరు సేవిస్తున్నారు, వారి ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉన్నాయి, ఇంకా ఎక్కడెక్కడ ఈ డ్రగ్ తయారవుతోంది, ఏ ఆన్లైన్ సంస్థ ఈ రసాయనాలను విక్రయిస్తోంది.. అనేదానిపై నార్కోటిక్స్ కంట్రోల్ అధికారులు దర్యాప్తు చేయనున్నారు. ఈ నిషేధిత అల్ఫజూలం తయారీ,


మిగతా 4లో..

## సత్తుపల్లి( నియోజకవర్గం ) - గెలిచిన అభ్యర్థుల వివరాలు

| క్ర.సం. | జిల్లా | మండలం | పంచాయతీఅభ్యర్థి | | పార్టీ |
|---|---|---|---|---|---|
| 1 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | అంబేద్కర్‌నగర్ | ఇందిర | కాంగ్రెస్ |
| 2 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | అడవిమల్లెల | లీలావతి | బీఆర్ఎస్ |
| 3 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | అడిసర్లపాడు | జమలారావు | బీఆర్ఎస్ |
| 4 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | అన్నారుగూడెం | ప్రభాకర్ రావు | బీఆర్ఎస్ |
| 5 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | అమ్మపాలెం | ప్రసన్న | కాంగ్రెస్ |
| 6 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | ఎర్రబోయినపల్లి | శ్రీనివాసరావు | బీఆర్ఎస్ |
| 7 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | ఏరుగట్ల | శిరీష | బీఆర్ఎస్ |
| 8 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | ఓబుల్‌రావుబంజర్ | అనురాధ | కాంగ్రెస్ |
| 9 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | కందిమల్లవారి బంజర | రాంబాబు | బీఆర్ఎస్ |
| 10 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | కందుకూరు | వెంకట్ రెడ్డి | బీఆర్ఎస్ |
| 11 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | కరాలపాడుతేజశ్రీ | కాంగ్రెస్ | |
| 12 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | కలకొడిమ | సుమతిబాయి | సిపిఎం |
| 13 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | కల్లూరుగూడెం | వసంతలక్ష్మిక | ాంగ్రెస్ |
| 14 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | కాకర్లపల్లి | మారేశ్వరరావు | కాంగ్రెస్ |
| 15 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | కిష్టాపురం (గ్రా) | భానుప్రకాశ్ | బీఆర్ఎస్ |
| 16 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | కిష్టారం | రాజేశ్వరి | కాంగ్రెస్ |
| 17 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | కుంచపర్తి | స్పందన | కాంగ్రెస్ |
| 18 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | కుప్పెనకుంట్ల | వెంకటేశ్వరరావు | కాంగ్రెస్ |
| 19 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | కుర్నవల్లి | శేషమ్మ | కాంగ్రెస్ |
| 20 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | కేశ్వాపురం | మాధవరావు | బీఆర్ఎస్ |
| 21 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | కొండిగట్లమల్లెల | రజిని | కాంగ్రెస్ |
| 22 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | కొడవటిమెట్ట | తిరుమలరావు | కాంగ్రెస్ |
| 23 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | కొత్త వెంకటగిరి | వెంకటేశ్వరరావు | కాంగ్రెస్ |
| 24 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | కొత్తకారాయిగూడెం | తిరుపతమ్మబీఆర్ఎస్ | |
| 25 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | కొత్తలంకపల్లి | వెంకటేశ్వరరావు | కాంగ్రెస్ |
| 26 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | కొత్తూరు | శ్రీనివాసరావు | కాంగ్రెస్ |
| 27 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | కొర్లగూడెం | జ్యోతి | ఇతరులు |
| 28 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | కోంద్రుపాడు | వెంకటేశ్వరరావు | కాంగ్రెస్ |
| 29 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | గంగదేవిపాడు | రాధాకృష్ణ | కాంగ్రెస్ |
| 30 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | గంగారం (గ్రా) | రేవతి | కాంగ్రెస్ |
| 31 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | గణేశ్‌పాడు | మంగ | కాంగ్రెస్ |
| 32 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | గొల్లగూడెం | ఉమాదేవి | బీఆర్ఎస్ |
| 33 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | గోకవరం | మురళికృష్ణ | బీఆర్ఎస్ |
| 34 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | గోపాలపేటసుధారాణి | కాంగ్రెస్ | |
| 35 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | గౌరిగూడెం | అనూష | కాంగ్రెస్ |
| 36 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | చంద్రుపట్ల | విజయలక్ష్మి | బీఆర్ఎస్ |
| 37 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | చింతగూడెం | భవాని | కాంగ్రెస్ |
| 38 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | చిన్నకోరుకొండి | గీత | కాంగ్రెస్ |
| 39 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | చిన్నమల్లెల | ధనలక్ష్మి | బీఆర్ఎస్ |
| 40 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | చెన్నూరు | శ్రీనివాసరావు | బీఆర్ఎస్ |
| 41 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | చెరుకుపల్లి | బాబూరావు | కాంగ్రెస్ |
| 42 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | చౌడవరం | అంజమ్మ | బీఆర్ఎస్ |
| 43 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | చౌడవరం (కెడబ్ల్యూ) | చంద్రవతి | కాంగ్రెస్ |
| 44 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | చౌడవరంతండ | రాము | కాంగ్రెస్ |
| 45 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | జయలక్ష్మిపురం | శ్రీనివాసరావు | కాంగ్రెస్ |
| 46 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | టేకులపల్లి | శ్రీశైలజ | కాంగ్రెస్ |
| 47 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | తాళ్లపెంట | శారద | బీఆర్ఎస్ |
| 48 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | తాళ్లమడ | వంశి | బీఆర్ఎస్ |
| 49 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | తాళ్లూరు | వెంకటకృష్ణబీఆర్ఎస్ | |
| 50 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | తుంబూరు | వీరబాబు | కాంగ్రెస్ |
| 51 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | తుమ్మలపల్లి | బుడ్డయ్య | కాంగ్రెస్ |
| 52 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | తెలగవరం | విజయలక్ష్మి | ఇతరులు |
| 53 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | తెలగవరం (కెడబ్ల్యూ) | రామకృష్ణమరాజు | కాంగ్రెస్ |
| 54 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | తెలగారం | కాలోజీ | కాంగ్రెస్ |
| 55 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | దుద్దెపూడి | అనసూర్య | బీఆర్ఎస్ |
| 56 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | నారాయణపురం | తేళ్లలూరి లక్ష్మి | కాంగ్రెస్ |
| 57 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | నారాయణాపురం | వెంకటేశ్వరరావు | ఇతరులు |
| 58 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | నూతన్‌కల్ | శ్రీదేవి | కాంగ్రెస్ |
| 59 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | పల్లెవాడ | పొట్లపల్లి శ్రీదేవి | కాంగ్రెస్ |
| 60 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | పాకలగూడెం | సునీత | కాంగ్రెస్ |
| 61 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | పాత అగ్రహారం | మోడె కాంతమ్మ | కాంగ్రెస్ |
| 62 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | పాత కారాయిగూడెం | వెంకటేశ్వరరావు | కాంగ్రెస్ |
| 63 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | పాతకుప్పెనకుంట్ల | రమాదేవి | కాంగ్రెస్ |
| 64 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | పాయపూర్ | శ్రీనివాసరావు | బీఆర్ఎస్ |
| 65 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | పార్థసారధిపురం | ఆదినారాయణ | కాంగ్రెస్ |
| 66 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | పినపాక | శ్రీనివాసరావు | కాంగ్రెస్ |
| 67 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | పెద్దకోరుకొండి | నాగమణి | కాంగ్రెస్ |
| 68 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | పెనుబల్లి | పాపా | బీఆర్ఎస్ |
| 69 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | పేరువంచ | కీసర నిర్మల | కాంగ్రెస్ |
| 70 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | పోచారం | ధనమ్మ | బీఆర్ఎస్ |
| 71 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | బత్తులపల్లి | ఉషారాణి | కాంగ్రెస్ |
| 72 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | బయ్యన్నగూడెం | సత్యవతి | కాంగ్రెస్ |
| 73 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | బస్వాపురం | హైమావతి | ఇతరులు |
| 74 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | బాలపేట | ధనలక్ష్మి | బీఆర్ఎస్ |
| 75 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | బిల్లుపాడు | కృష్ణవేణి | కాంగ్రెస్ |
| 76 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | బుగ్గపాడు | రోజా లక్ష్మీ | బీఆర్ఎస్ |
| 77 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | బేతుపల్లి | రాజేంద్రప్రసాద్ | కాంగ్రెస్ |
| 78 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | బ్రహ్మళ్లకుంట | తులసమ్మ | ఇతరులు |
| 79 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | మంగాపురం | నాగ నర్సింహారావు | కాంగ్రెస్ |
| 80 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | మండాలపాడు | రమేష్ | కాంగ్రెస్ |
| 81 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | మర్లపాడు | కె ఆంధ్రయ్య | కాంగ్రెస్ |
| 82 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | మల్లవరం | కిరణ్ కుమార్ | కాంగ్రెస్ |
| 83 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | మల్సూరుతండ | సౌందర్య | కాంగ్రెస్ |
| 84 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | మిట్టపల్లి | స్వప్న | కాంగ్రెస్ |
| 85 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | ముగ్గు వెంకటాపురం | స్వరాజ్యలక్ష్మి | ఇతరులు |
| 86 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | ముచ్చవరం | కోటమ్మ | కాంగ్రెస్ |
| 87 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | ముద్దునూరు | రామ్మోహన్ రెడ్డి | కాంగ్రెస్ |
| 88 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | మొద్దులగూడెం | శోభనాచలం | బీఆర్ఎస్ |
| 89 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | యజ్ఞనారాయణపురం | సుజాత | బీఆర్ఎస్ |
| 90 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | యడ్లబంజర | రాంబాబు | కాంగ్రెస్ |
| 91 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | యర్రగుంట | చిలకా వసంతం | కాంగ్రెస్ |
| 92 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | యాతాలకుంట | ఈశ్వరి | కాంగ్రెస్ |
| 93 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | రంగంబంజర | డిశ్రీనివాసరావు | కాంగ్రెస్ |
| 94 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | రఘునాధగూడెం | సుధారాణి | కాంగ్రెస్ |
| 95 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | రామగోవిందాపురం | మౌనికరెడ్డి | కాంగ్రెస్ |
| 96 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | రామచంద్రపురం | రామారావు | కాంగ్రెస్ |
| 97 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | రామచంద్రరపురం | రిజ్వానా | కాంగ్రెస్ |
| 98 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | రామచంద్రరావుబంజర | హైమావతి | బీఆర్ఎస్ |
| 99 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | రామన్నపాలెం | కృష్ణకుమారి | బీఆర్ఎస్ |
| 100 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | రామానగరం | వెంకటమ్మ | కాంగ్రెస్ |
| 101 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | రామానుజవరం | వెంకట కృష్ణవేణి | కాంగ్రెస్ |
| 102 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | రాయుడుపాలెం | ఇందిరమ్మ | కాంగ్రెస్ |
| 103 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | రుద్రాక్షపల్లి | నాగేంద్రబాబు | కాంగ్రెస్ |
| 104 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | రేగళ్లపాడు | రవీంద్ర | బీఆర్ఎస్ |
| 105 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | రేజర్ల | భీమిరెడ్డి అరుణ | కాంగ్రెస్ |
| 106 | ఖమ్మం (జిల్లా) | పెనుబల్లి (మం) | లంకపల్లి | రాజచంద్రశేఖర్ | కాంగ్రెస్ |
| 107 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | లక్ష్మీపురం | రవింద్రబాబు | కాంగ్రెస్ |
| 108 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | లక్ష్మీపురం | అచ్చమ్మ | కాంగ్రెస్ |
| 109 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | లచ్చన్నగూడెం | చక్రధరరావు | బీఆర్ఎస్ |
| 110 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | లింగపాలెం | రమేష్ | బీఆర్ఎస్ |
| 111 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | లింగాల | కృష్ణయ్య | బీఆర్ఎస్ |
| 112 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | వివెంకటాపురం | లక్ష్మి | బీఆర్ఎస్ |
| 113 | ఖమ్మం (జిల్లా) | తల్లాడ (మం) | వెంగన్నపేట | మౌనిక | కాంగ్రెస్ |
| 114 | ఖమ్మం (జిల్లా) | కల్లూరు (మం) | వెన్నవల్లి | లక్ష్మి | బీఆర్ఎస్ |
| 115 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | వేంసూరు | ఫక్రుద్దీన్ | కాంగ్రెస్ |
| 116 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | వైఎస్ బంజర | రంగారెడ్డి | కాంగ్రెస్ |
| 117 | ఖమ్మం (జిల్లా) | వేంసూరు (మం) | శంభునిగూడెం | నర్సింహారావు | సిపిఎం |
| 118 | ఖమ్మం (జిల్లా) | సత్తుపల్లి (మం) | సదాశివునిపాలెం | దుర్గ | కాంగ్రెస్ |

## వైరా (నియోజకవర్గం ) - గెలిచిన అభ్యర్థుల వివరాలు

| క్రమ సం. | జిల్లా | మండలం | పంచాయతీ | అభ్యర్థి | పార్టీ |
|---|---|---|---|---|---|
| 1 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | అప్పాయిగూడెం | ప్రవీణ్ | ఇతరులు |
| 2 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | ఉసిరికాయలపల్లి | వరలక్ష్మి | కాంగ్రెస్ |
| 3 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | కేశుపల్లి | వెంకటేశ్వర్లు | బీఆర్ఎస్ |
| 4 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | కొత్త కమలాపురం | సులోచన | కాంగ్రెస్ |
| 5 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | కొత్త తండా | మంగీలాల్ | బీఆర్ఎస్ |
| 6 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | కొదండరామాపురం | సైదమ్మ | కాంగ్రెస్ |
| 7 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | కొమ్ముగూడెం | భద్రయ్య | కాంగ్రెస్ |
| 8 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | కోమట్లగూడెం | జయసుధ | కాంగ్రెస్ |
| 9 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | గంగారంతండా | కిరణ్ కుమార్ | ఇతరులు |
| 10 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | గంగులనాచారం | లక్ష్మి | కాంగ్రెస్ |
| 11 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | గాదెపాడు | రంజిత్ కుమార్ | కాంగ్రెస్ |
| 12 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | గార్లఒడ్డు | నర్సి | కాంగ్రెస్ |
| 13 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | గిద్దెవారిగూడెం | వెంకటేశ్వర్లు | కాంగ్రెస్ |
| 14 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | గుంపెళ్లగూడెం | కృష్ణవేణి | కాంగ్రెస్ |
| 15 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | గుట్టుకిందగుంపు | రాఘవులు | కాంగ్రెస్ |
| 16 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | గేట్ కారేపల్లి | యల్లయ్య | కాంగ్రెస్ |
| 17 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | గేట్ రేలకాయలపల్లి | మంగమ్మ | కాంగ్రెస్ |
| 18 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | చిన్నమడెంపల్లి | పద్మ | కాంగ్రెస్ |
| 19 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | చీమలపాడు | లలిత | కాంగ్రెస్ |
| 20 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | జన్నారం ఎస్‌టి కాలనీ | మణి | కాంగ్రెస్ |
| 21 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | జైత్రాంతండా | జయంతి | బీఆర్ఎస్ |
| 22 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | టిఎల్‌పేట | ప్రవీణ్ | ఇతరులు |
| 23 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | టేకులగూడెం | సందీప్ | ఇతరులు |
| 24 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | తిమ్మారావు పేట | సుమలత | బీఆర్ఎస్ |
| 25 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | తొడిదలగూడెం | ప్రియాంక | ఇతరులు |
| 26 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | దుబ్బతండా ఆంగోతు | మత్రు | కాంగ్రెస్ |
| 27 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | నానునగర్ తండా | విజయకుమార్ | కాంగ్రెస్ |
| 28 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | పాటిమీదగుంపు | సుజాత | కాంగ్రెస్ |
| 29 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | పాత కమలాపురం | బాబూరావు | కాంగ్రెస్ |
| 30 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | పికెబంజర | ప్రమీల | కాంగ్రెస్ |
| 31 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | పేరుపల్లి | పద్మావతి | కాంగ్రెస్ |
| 32 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | పొలంపల్లి | హేమలత | కాంగ్రెస్ |
| 33 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | బజ్యాతండా | హనుమంతరావు | కాంగ్రెస్ |
| 34 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | బద్రుతండా | లక్ష్మా | కాంగ్రెస్ |
| 35 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | బాజుమల్లాయిగూడెం | కోటమ్మ | సిపిఐ |
| 36 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | బురదరాఘవాపురం | రాణి | కాంగ్రెస్ |
| 37 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | బోటితండా | తులసియా | ఇతరులు |
| 38 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | భగవాన్‌నాయక్ తండా | మణి | కాంగ్రెస్ |
| 39 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | భాగ్యనగర్ తండా | హీరాలాల్ | కాంగ్రెస్ |
| 40 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | మంగళతండా | వెంకటేశ్వర్లు | కాంగ్రెస్ |
| 41 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | మాణిక్యారం | పద్మ | కాంగ్రెస్ |
| 42 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | మాదారం | ఉమారాణి | కాంగ్రెస్ |
| 43 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | మూలపోచారం | లలిత | కాంగ్రెస్ |
| 44 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | మేడేపల్లి | స్వాతి | కాంగ్రెస్ |
| 45 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | మొట్లగూడెం | పెంటయ్య | కాంగ్రెస్ |
| 46 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | యర్రబోడు | అలివేలు మంగ | కాంగ్రెస్ |
| 47 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | యర్రబోడు తండా | లలిత | కాంగ్రెస్ |
| 48 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | రాజలింగాలనవీన్ | కాంగ్రెస్ | |
| 49 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | రాయమాధారం | సోని | కాంగ్రెస్ |
| 50 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | రావోజీతండా | బాలు | కాంగ్రెస్ |
| 51 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | రేగులగూడెం | వీరాస్వామి | కాంగ్రెస్ |
| 52 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | రేపల్లేవాడ | సురేష్ | కాంగ్రెస్ |
| 53 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | రేలకాయలపల్లి | శిరీష | కాంగ్రెస్ |
| 54 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | విశ్వనాథపల్లి | రాజు | కాంగ్రెస్ |
| 55 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | వెంకిట్యాతండా | బుల్లి | కాంగ్రెస్ |
| 56 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | శ్రీరామగిరి | సాంబయ్య | బీఆర్ఎస్ |
| 57 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | సింగరేణి | వీరప్రతాప్ | కాంగ్రెస్ |
| 58 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | సీతారాంపురం | కిషోర్ | ఇతరులు |
| 59 | ఖమ్మం (జిల్లా) | సింగరేణి (మం) | సూర్యాతండా | రాందాస్ | కాంగ్రెస్ |
| 60 | ఖమ్మం (జిల్లా) | ఏన్కూరు (మం) | హిమాంనగర్ (ఇ) | సరోజ | కాంగ్రెస్ |
| 61 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | అనంతారం | రమేష్ | కాంగ్రెస్ |
| 62 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | అన్నారుపాడు | ప్రసాద్ | కాంగ్రెస్ |
| 63 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | కరివారిగూడెం | దుర్గ | కాంగ్రెస్ |
| 64 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | కాకర్ల | బుల్లి | కాంగ్రెస్ |
| 65 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | కొత్తూరు నర్సింహారావు | | కాంగ్రెస్ |
| 66 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | కొమ్ముగూడెం | భూక్యా జ్యోతి | బీఆర్ఎస్ |
| 67 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | గాంధీనగర్ | మంగులాల్ | కాంగ్రెస్ |
| 68 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | గుండెపూడి | అరుణ | కాంగ్రెస్ |
| 69 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | గుండ్లరేవు | చంద్రబాబు | కాంగ్రెస్ |
| 70 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | గురవాగు తండా | భూక్యా లక్ష్మీ | కాంగ్రెస్ |
| 71 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | చింతల తండా | పద్మ | కాంగ్రెస్ |
| 72 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | నల్లబండబోడు | సింధూ | ఇతరులు |
| 73 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | పడమట నరసాపురం | లక్ష్మీ కుమార్ | కాంగ్రెస్ |
| 74 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | పాపకొల్లు | బిరాంబాబు | కాంగ్రెస్ |
| 75 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | బేతలపాడు సునిత | | బీఆర్ఎస్ |
| 76 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | భోజ్యాతండా | ద్వాలీ | కాంగ్రెస్ |
| 77 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | మాచినేని పేట | కృష్ణ | కాంగ్రెస్ |
| 78 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | మాచినేనిపేట తాండ | రెడ్డి లకావత్ | బీఆర్ఎస్ |
| 79 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | వినోభానగర్‌నవీన్ | కాంగ్రెస్ | |
| 80 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | వెంగన్నపాలెం | రామారావు | ఇతరులు |
| 81 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | శంబునిగూడెం | సువార్త | కాంగ్రెస్ |
| 82 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | సాయిరాం తండా | సుమలత | కాంగ్రెస్ |
| 83 | భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా) | జూలూరుపాడు (మం) | సూరారం | జగన్నాథం | కాంగ్రెస్ |



## ఢిల్లీలో కాలుష్యం ప్రమాదకర స్థాయికి

### హిల్ స్టేట్‌కు క్యూకడుతున్న ఢిల్లీ వాసులు

టి మీడియా, డిసెంబర్ 17, ఢిల్లీ బ్యూరో :ఢిల్లీలో కాలుష్యం ప్రమాదకరస్థాయికి చేరింది. గాలి నాణ్యత సూచిక అధ్వానస్థాయిలో నమోదవుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఏక్యూఐ లెవెల్స్ 400కుపైనే నమోదవుతున్నాయి. కాలుష్యానికి తోడు నగరాన్ని దట్టమైన పొగ కమ్మేస్తోంది. దీంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, పిల్లలు, శ్వాస కోశ సంబంధిత సమస్యలు ఉన్న వారు అనారోగ్యానికి గురవుతున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉన్న నేపథ్యంలో నగర వాసులు తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు తరలివెళు తున్నారు.ఈ క్రమంలో ఢిల్లీ వాహనాలు సమీపంలోని హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్‌కు క్యూ కట్టాయి. రోహ్తాంగ్ పాస్ సమీపంలో వాహనాల రద్దీ కనిపించింది. వందలాది కార్లు రోహ్తాంగ్ రహదారిపై నిలిచిపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. రద్దీ అధికంగా ఉండటంతో వాహనాలు ముందుకు కదలకుండా రోడ్లపై నిలిచిపోయినట్లుగా కనిపిస్తోంది.విషపూరిత గాలి నుంచి తప్పించుకునేందుకు ఢిల్లీ వాసులు నగరాన్ని వీడి ఇతర ప్రాంతాలకు తరలివెళు తున్నారు', 'కాలుష్యం నుంచి తప్పించుకోవడానికి కాకపోతే మరేంటి..? ఇది ఏ నగరంలోని రోడ్డు కాదు. ఇది రోహ్తాంగ్ పాస్. అక్కడ ప్రస్తుతం ఎలాంటి స్నో లేదు. హాలిడేస్ లేవు. అయినా ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అందరూ ఎందుకు ఈ ప్రాంతానికి క్యూ కడుతున్నారు..?' అంటూ ఈ వీడియోలను నెటిజన్లు తెగ వైరల్ చేస్తున్నారు.

# 24 గంటల్లో వారికి వివరాలు ఇవ్వండి

## - డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై తీర్పు రిజర్వ్?

**టి మీడియా,డిసెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో :** జీహెచ్?ఎంసీ డివిజన్ల పునర్విభజన పిటిషన్లపై హైకోర్టు విచారణను ముగించింది. విభజనను సవాల్? చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ ముగిసింది. డివిజన్ల వారీగా జనాభా వివరాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. డివిజన్ల విభజనపై అధికారిక మ్యాప్? కూడా ఇవ్వాలని సూచించింది. 24 గంటల్లోగా పిటిషనర్లకు వివరాలు ఇవ్వాలని జీహెచ్?ఎంసీకి ఆదేశాలిచ్చింది. ఈ వివరాలు ఇచ్చాక రెండు రోజుల్లోపు పిటిషనర్లు అభ్యంతరాలను తెలపాలని హైకోర్టు ఆదేశించింది. జీహెచ్?ఎంసీ డివిజన్ల పునర్విభజనపై దాఖలైన పిటిషన్లపై తీర్పును హైకోర్టు రిజర్వ్? చేసింది.జీహెచ్?ఎంసీ డివిజన్ల పునర్విభజనలో నిబంధనలు పాటించలేదంటూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి.



భౌగోళిక అంశాలు పరిగణనలోకి తీసుకోలేదని, ఒక డివిజన్? మరో డివిజన్? మధ్య జనాభాలో తేడా 10 శాతం కంటే ఎక్కువ ఉండొద్దని చట్టం చెబుతున్నా అధికారులు పట్టించుకోలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పునర్విభజనకి చెందిన మ్యాపులను సైతం పబ్లిక్? డొమైన్?లో పెట్టలేదని వాదించారు. లంగర్?హౌజ్?తో పాటు శాలిబండ డివిజన్? పునర్విభజనపై జస్టిస్? విజయ్? సేన్? రెడ్డి విచారణ చేపట్టారు.హడావిడిగా డివిజన్ల పునర్విభజన చేశారని అందులో శాస్త్రీయత లోపించిందని పిటిషనర్? పేర్కొన్నారు. మేయర్?, కార్పొరేటర్లకి డివిజన్ల పునర్విభజనపై కనీస సమాచారం లేదన్నారు. కొత్త డివిజన్లకు సంబంధించిన జనాభా వివరాలను జీహెచ్?ఎంసీ అధికారులు రహస్యంగా ఉంచుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. జీహెచ్?ఎంసీ తరఫున వాదనలు వినిపించిన అడ్వకేట్? జనరల్? సుదర్శన్? రెడ్డి పాలనా సౌలభ్యం కోసమే పరిధి పెంచారని వాదించారు.జనాభా, మ్యాప్? వంటి విషయాలపై కార్పొరేటర్లకు సమాచారం ఇచ్చినట్లు అడ్వకేట్? జనరల్? పేర్కొన్నారు. పాలనాపరమైన ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పబ్లిక్? డొమైన్?లో పెట్టలేదన్నారు. ఆ సమయంలో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి మ్యాప్?, జనాభా వివరాలను పిటిషనర్లకి ఇవ్వకపోతే ఎక్కడి నుంచి సమాచారం సేకరిస్తామని ఏజీని ప్రశ్నించారు. డివిజన్ల పునర్విభజనపై ఇప్పటికే 3వేలకు పైగా అభ్యంతరాలు వచ్చాయని అవన్నీ ఒకే తరహాలో ఉన్నాయని ఏజీ తెలిపారు. ఆ విషయంపై పిటిషనర్లు ఇప్పటికే ఫిర్యాదు చేశారని వాదించారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.

### జీహెచ్?ఎంసీ సర్వసభ్య సమావేశంలో విలీనంపై

జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన శాస్త్రీయంగా జరపాలని మంగళవారం కాంగ్రెస్ కార్పొరేటర్లు విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో తమ అభిప్రాయాలను తీసుకోవాలని కోరిన కాంగ్రెస్ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కాంగ్రెస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు సమావేశమయ్యారు. డివిజన్ల పురనర్విభజనలో తమ అభిప్రాయాలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. జీహెచ్ఎంసీ డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతిపత్రం ఇచ్చామన్న ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ ఏ ప్రాతిపదికన విలీనం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.మేయర్? అధ్యక్షతన జీహెచ్?ఎంసీ కౌన్సిల్? సమావేశం : మంగళవారం మేయర్? గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జీహెచ్?ఎంసీ ప్రత్యేక కౌన్సిల్? సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డీలిమిటేషన్? ప్రిలిమినరీ నోటిఫికేషన్?ను అధికారులు సభలో ప్రవేశపెట్టారు. డివిజన్ల విభజన ఏ ప్రాతిపదికన చేశారో తెలియట్లేదని అసహనం వ్యక్తం చేశారు. వార్డుల పునర్విభజనపై తమకు ఎలాంటి సమాచారం లేదని సభ్యులు వాపోయారు. గతంలో కూడా ఇలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయని చెప్పారు. విలీనం శాస్త్రీయంగా జరిగిందా? లేదా? అనే ఆవేదన అందరిలోనూ ఉందన్నారు. అభ్యంతరాల స్వీకరణకు ఈనెల 17న(ఇవాళే) చివరి తేదీగా ప్రకటించడం సరికాదని, సమయం పెంచాలన్నారు. వార్డుల విభజనపై నగర మేయర్?కు కూడా తెలియదని వాపోయారు. జీహెచ్?ఎంసీ కౌన్సిల్?లో ఒక్కో పార్టీ విభిన్నంగా స్పందించాయి.

## మహబూబాబాద్ ( నియోజకవర్గం ) గెలిచిన అభ్యర్థుల వివరాలు

**టి మీడియా,డిసెంబర్ 17,మహబూబాబాద్:**

| క్రమ సం. | జిల్లా | మండలం | పంచాయతీ | అభ్యర్థి | పార్టీ |
|---|---|---|---|---|---|
| 1 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | ( పెరుమాండ్ల సంకీస) | జె మధు | కాంగ్రెస్ |
| 2 | మహబూబాబాద్(జిల్లా) | సిరోల్ (మం) | అందనాలపాడు | రాము | కాంగ్రెస్ |
| 3 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | అజ్మీరా తండా | అజ్మిరా | బీఆర్ఎస్ |
| 4 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | అనేపురం | వాసుమతి | కాంగ్రెస్ |
| 5 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | అబ్బాయిపాలెం | సోములు | కాంగ్రెస్ |
| 6 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | అమ్మపాలెం | రాణి | కాంగ్రెస్ |
| 7 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | అమ్రునాయక్ తండా | పద్మ | కాంగ్రెస్ |
| 8 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | అయ్యగారిపల్లి | మాధవి | కాంగ్రెస్ |
| 9 | మహబూబాబాద్(జిల్లా) | సిరోల్ (మం) | ఉప్పరగూడెం | సురేష్ | కాంగ్రెస్ |
| 10 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | ఉయ్యాలవాడ | శ్యామ్ బాబు | కాంగ్రెస్ |
| 11 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | ఉల్లిపల్లె | కలమ్మ | బీఆర్ఎస్ |
| 12 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | ఎంచగూడెం | నర్సమ్మ | కాంగ్రెస్ |
| 13 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | ఎడ్జెర్ల | లచ్చపతి | కాంగ్రెస్ |
| 14 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | ఎలుకచెట్ల తండా | రమేష్ | బీఆర్ఎస్ |
| 15 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | ఎల్లంపేట | రాధమ్మ | ఇతరులు |
| 16 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | ఎల్లరిగూడెం | శాంతి | బీఆర్ఎస్ |
| 17 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | ఓటాయి | రాములు | కాంగ్రెస్ |
| 18 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | కంచెర్లగూడెం | రమేష్ | బీఆర్ఎస్ |
| 19 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | కందికొండ | నాగార్జున | కాంగ్రెస్ |
| 20 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | కన్నా తండ | శంకర్ నాయక్ | కాంగ్రెస్ |
| 21 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | కన్నె గుండ్ల | రమ్య | కాంగ్రెస్ |
| 22 | మహబూబాబాద్(జిల్లా) | సిరోల్ (మం) | కాంపల్లి | ఎల్లమ్మ | కాంగ్రెస్ |
| 23 | మహబూబాబాద్(జిల్లా) | సిరోల్ (మం) | కాంపెల్లి తండా(సక్రాంనాయక్ తండా) | బిక్షం | బీఆర్ఎస్ |
| 24 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | కాకులబోడు తాండ | మైసూర్ | బీఆర్ఎస్ |
| 25 | మహబూబాబాద్(జిల్లా) | గంగారం (మం) | కామారం | పార్వతమ్మ | కాంగ్రెస్ |
| 26 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | కార్లాయి | సిరివెన్నెల | కాంగ్రెస్ |
| 27 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | కొట్యా తండా | బాలాజీ | బీఆర్ఎస్ |
| 28 | మహబూబాబాద్(జిల్లా) | గంగారం (మం) | కొడిశలమిట్ట | లక్ష్మణ్ రావు | ఇతరులు |
| 29 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | కొత్త దుబ్బ తండా | బుజ్జి | కాంగ్రెస్ |
| 30 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | కొత్తగూడ | బాయమ్మ | కాంగ్రెస్ |
| 31 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | కొత్తపల్లి | సందీప్ | కాంగ్రెస్ |
| 32 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | కొత్తూరు (జి) | నరేష్ | బీఆర్ఎస్ |
| 33 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | కొత్తూరు (సి) | చిన్ని | కాంగ్రెస్ |
| 34 | మహబూబాబాద్(జిల్లా) | సిరోల్ (మం) | కొర్లకుంట తండా | సక్రీ | కాంగ్రెస్ |
| 35 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | కోనపూర్ | బిక్షపతి | కాంగ్రెస్ |
| 36 | మహబూబాబాద్(జిల్లా) | గంగారం (మం) | కోమట్లగూడెం | రామ రావు | కాంగ్రెస్ |
| 37 | మహబూబాబాద్(జిల్లా) | గంగారం (మం) | గంగారం | రాము | ఇతరులు |
| 38 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | గాజాతండా | శివలాల్ | కాంగ్రెస్ |
| 39 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | గాలివారిగూడెం | కవిత | బీఆర్ఎస్ |
| 40 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | గిరిపురం | నీలా | కాంగ్రెస్ |
| 41 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | గుంజేడు | అనంతరావు | కాంగ్రెస్ |
| 42 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | గుండం | కోమక్క | కాంగ్రెస్ |
| 43 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | గుండెపూడి | రవికుమార్ | బీఆర్ఎస్ |
| 44 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | గుండ్రాతి మడుగు(%ూచీ%) | రోజా | కాంగ్రెస్ |
| 45 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | గుర్రప్ప తండా | శరత్ | బీఆర్ఎస్ |
| 46 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | గుర్రాలకుంట తండా | వెంకట్ రామ్ | బీఆర్ఎస్ |
| 47 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | గొల్లచెర్ల | వెంకటేశ్వర్లు | కాంగ్రెస్ |
| 48 | మహబూబాబాద్(జిల్లా) | సిరోల్ (మం) | గోపా తాండ | బిక్నా | కాంగ్రెస్ |
| 49 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | గోపాలపురం | శ్రీను బాబు ర | ాంగ్రెస్ |
| 50 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | గోవిందాపూర్ | రనీత | కాంగ్రెస్ |
| 51 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | చంద్య తండా | బోడ జమ | కాంగ్రెస్ |
| 52 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | చాపల తండా | రంగమ్మ | బీఆర్ఎస్ |
| 53 | మహబూబాబాద్(జిల్లా) | సిరోల్ (మం) | చింత పల్లి | వీరన్న | కాంగ్రెస్ |
| 54 | మహబూబాబాద్(జిల్లా) | గంగారం (మం) | చింతగూడెం | స్వరూప | బీఆర్ఎస్ |
| 55 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | చింతలగడ్డ తండా | రజిత | కాంగ్రెస్ |
| 56 | మహబూబాబాద్(జిల్లా) | సిరోల్ (మం) | చిలక్కోయలపాడు | వెంకన్న | కాంగ్రెస్ |
| 57 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | చిలుకోడు | వెంకటేశ్వర్ రావు ఆర్ | బీఆర్ఎస్ |
| 58 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | చిల్లంచర్ల | సిరాజుద్దీన్ | కాంగ్రెస్ |
| 59 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | చీమల తండా | సంకు | బీఆర్ఎస్ |
| 60 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | చెరువుముందు తండా | సరిత | కాంగ్రెస్ |
| 61 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | జంగవానిగూడెం | సోని | కాంగ్రెస్ |
| 62 | మహబూబాబాద్(జిల్లా) | గంగారం (మం) | జంగాలపల్లి | తారా | కాంగ్రెస్ |
| 63 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | జగ్యాతండా | ప్రమీల | బీఆర్ఎస్ |
| 64 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | జుజూర్ తండా | రీష | కాంగ్రెస్ |
| 65 | మహబూబాబాద్(జిల్లా) | డొర్నకల్ (మం) | జోగ్యా తండా | రమేష్ | కాంగ్రెస్ |
| 66 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | డిఎస్ఆర్ జెండాల తండా | రమేష్ | కాంగ్రెస్ |
| 67 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | తండా ధర్మారం | బాబు నాయక్ | బీఆర్ఎస్ |
| 68 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | తట్టుపల్లి | నీలా | కాంగ్రెస్ |
| 69 | మహబూబాబాద్(జిల్లా) | కొత్తగూడ (మం) | తాటివారివెంపల్లి | వసంత | కాంగ్రెస్ |
| 70 | మహబూబాబాద్(జిల్లా) | కురవి (మం) | తాట్యా తండా | చంద్రకళ | బీఆర్ఎస్ |
| 71 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | తానం చెర్ల అ | శోక్ | కాంగ్రెస్ |
| 72 | మహబూబాబాద్(జిల్లా) | మరిపెడ (మం) | తాల్ల ఊకల్ | శ్రీను | కాంగ్రెస్ |
| 73 | మహబూబాబాద్(జిల్లా) | సిరోల్ (మం) | తాళ్లసంకీస | రాజు | బీఆర్ఎస్ |
| 74 | మహబూబాబాద్(జిల్లా) | గంగారం (మం) | తిరుమలగండి | కృష్ణ రావు | బీఆర్ఎస్ |

## రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు

- యడవల్లి రామిరెడ్డి మృతి
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి



**టి మీడియా,డిసెంబర్ 17, కూసుమంచి :** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి కీలకంగా కృషి చేసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి రామిరెడ్డి (55) ఇక లేరు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ఆయన బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. నాయకన్‌గూడెం సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలపాలైన రామిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషాద వార్తతో పాలేరు గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది.

### మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

రామిరెడ్డి మృతి పట్ల స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. "నేను ఒక మంచి నాయకుడిని మాత్రమే కాదు%ౌ% నాకు ఎంతో ఆత్మీయుడిని కోల్పోయాను. కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా నాకు కూడా ఈ మరణం తీరని విషాదాన్ని మిగిల్చింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.కూసుమంచి మండలంలో రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకలా పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాలేరు గ్రామం ఏకగ్రీవం కావడానికి ఆయన కృషి చేశారని, అలాగే పలు గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థుల విజయానికి తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పొంగులేటి ఆకాంక్షించారులికాంగ్రెస్

### పార్టీకి తీరని లోటు : ఎంపీ రఘురాం రెడ్డి

పాలేరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి రామిరెడ్డి మృతి పట్ల ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేశారని తెలిపారు. పార్టీకి అంకితభావంతో ఉన్న నాయకుడిని కోల్పోయామని పేర్కొన్నారు. ఈ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తెలిపారు. రామిరెడ్డి తనకు ఎంతో ఆత్మీయుడని ఎంపీ చెప్పారు. ఆయన సేవలను పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు..

## అమావాస్య ఎఫెక్ట్

### కొత్త సర్పంచ్‌ల అపాయింట్ డే వాయిదా

**టి మీడియా, డిసెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌ల అపాయింట్‌మెంట్ డే వాయిదా పడింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 20వ తేదీన కొత్త సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం జరగాల్సి ఉంది.కానీ ఆ రోజు అమావాస్య కావడం, పైగా సరైన ముహూర్తం లేకపోవడంతో ఆ డేట్‌ను ఈ నెల 22వ తేదీకి మార్చాలని పంచాయతీరాజ్ శాఖను ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన పంచాయతీరాజ్ శాఖ.. అపాయింట్ డేను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది.




## బంగ్లాదేశ్ హైకమిషనర్‌కు...

# భారత్ సమన్లు జారీ



**టి మీడియా, డిసెంబర్ 17, ఢిల్లీ బ్యూరో :** ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషనర్‌కు భారత్ సమన్లు జారీ చేసింది. బంగ్లాదేశ్‌లోని భారత దౌత్య కార్యాలయానికి బెదిరింపులు, భారత్‌కు వ్యతిరేకంగా బంగ్లా నేతలు చేస్తోన్న రెచ్చగొట్టే వ్యాఖ్యాలకు నిరసనగా ఈ సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది.బంగ్లాదేశ్‌కు చెందిన నేషనల్ సిటిజెన్? పార్టీ (ఎస్?సీపీ) నేత హస్నత్ అబ్దుల్లా ఇటీవల భారత్‌కు వ్యతిరేకంగా తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. బంగ్లాను అస్థిరపరచాలని చూస్తే, ఈశాన్య భారతదేశంలోని రాష్ట్రాలను (సెవన్ సిస్టర్స్)ను ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతేకాదు అక్కడి వేర్పాటువాదులకు ఆశ్రయం కల్పిస్తామి బహిరంగంగా చెప్పారు. దీనిని తీవ్రంగా పరిగణించిన ఎంఈఏ తాజాగా ఢిల్లీలోని బంగ్లాదేశ్? హైకమిషనర్ మహమ్మద్ రియాజ్ హమీదుల్లాకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమన్లు ఇచ్చింది.

### ఘనంగా విజయ్? దివస్?

మరోవైపు, ఢిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయంలో 'విజయ్? దివస్'?ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంగ్లా హైకమిషనర్ హమీదుల్లా మాట్లాడుతూ, యువత ఆకాంక్షలను నెరవేర్చడానికి తమ దేశం కట్టుబడి ఉందని అన్నారు. భారత్?–బంగ్లాదేశ్ సంబంధాలు పరస్పర ప్రయోజనకరమైనవని, ప్రాంతీయ శాంతి, భద్రత, శ్రేయస్సు కోసం ఇరుదేశాలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. అదే సమయంలో, భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్?.జైశంకర్? బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి, అక్కడి ప్రజలకు 'బిజోయ్? దిబోష్?' (విజయ్? దివస్?) శుభాకాంక్షలు తెలిపారు.

### ఇదీ చరిత్ర

అఖండ భారతదేశం నుంచి పాకిస్థాన్? 1947లో విడిపోయింది. ఆ సమయంలో తూర్పు, పశ్చిమ పాకిస్థాన్?లు కలిసి పాకిస్థాన్?గా ఏర్పడ్డాయి. కానీ తరువాత పశ్చిమ పాకిస్థాన్ నుంచి విముక్తి కోసం బంగ్లాదేశ్ పోరాటం చేసింది. ఆనాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ ప్రభుత్వం, భారత సైన్యం సాయంతో 1971 డిసెంబర్? 16న పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విముక్తి పొంది, స్వతంత్ర దేశంగా ఏర్పడింది. దీనికి గుర్తుగా ఏటా విజయ్? దివస్?ను జరుపుకుంటున్నారు. ఈ విధంగా బంగ్లాదేశ్‌కు సాయం చేసిన ఏకైక దేశంగా భారత్ నిలిచింది. అందుకే ఇన్నాళ్లు భారత్ – బంగ్లాదేశ్ మధ్య బలమైన సంబంధాలు ఉండేవి. కానీ షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయిన తరువాత పరిస్థితులు అన్నీ మారిపోయాయి. కాగా, ఈ ఏడాది జరిగినది 54వ (బంగ్లాదేశ్ విముక్తి) వార్షికోత్సవం. ఈ చారిత్రాత్మక బంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఇరుదేశాల యుద్ధవీరులు కలిశారు. 2025 డిసెంబర్? 14న ఎనిమిది మంది ముక్తి జోద్ధాలు కోల్?కతాకు చేరుకోగా, డిసెంబర్ 15న భారత యుద్ధవీరులు ఢాకాలో జరిగిన విజయ్? దివస్ వేడుకల్లో పాల్గొన్నారు.

### దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలు

గతేడాది రిజర్వేషన్ల విషయంలో బంగ్లాదేశ్? విద్యార్థులు, నిరుద్యోగులు ఆందోళన చేశారు. ఇది కాస్త హింసాత్మకంగా మారడంతో, షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయింది. షేక్ హసీనా బంగ్లాదేశ్?ను వదిలి భారత్‌కు వచ్చేశారు. అప్పటి నుంచి ఆమె ఓ రహస్య ప్రదేశంలోని తలదాచుకుంటున్నారు. దీనితో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.ముఖ్యంగా బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహ్మద్ యూనుస్, భారత్?కు బద్ధ శత్రువులైన పాకిస్థాన్?, చైనాలతో అంటకాగుతున్నారు. కొద్ది నెలల క్రితం భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలతో కూడిన బంగ్లాదేశ్ మ్యాప్‌ను పాక్ సైనిక ఉన్నతాధికారికి బహూకరించారు. అంతేకాదు 'గ్రేటర్ బంగ్లాదేశ్' కోసం పిలుపునిస్తున్న అతివాద ఇస్లామిక్ గ్రూపులకు బంగ్లా సర్కారు వంతపాడుతోంది. వాస్తవానికి 2024 ఆగస్టులో బంగ్లాదేశ్ అధికార పీఠం ఎక్కినప్పటి నుంచి ఆయమ భారత ఈశాన్య రాష్ట్రాలపై విషం కక్కుతున్నారు. ఇప్పుడు ఇతర చోటామోటా నాయకులు కూడా భారత్?ను రెచ్చగొట్టేలా వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. ఒకప్పుడు బంగ్లాదేశ్? విముక్తి కోసం భారత్? చేసిన సాయాన్ని మరిచి ప్రవర్తిస్తున్నారు. అయితే బంగ్లా నేతలు చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలను భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది.



## ఢిల్లీ వాయు కాలుష్యం సమస్య

### - పరిష్కారం గురించి ఆలోచిద్దాం: సుప్రీంకోర్టు

**టి మీడియా, డిసెంబర్ 17, ఢిల్లీ బ్యూరో :** ఢిల్లీ లో తీవ్రమవుతున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ సమస్యకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా ఆచరణాత్మక పరిష్కారం గురించి ఆలోచిద్దామని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. కాలుష్య నియంత్రణ చర్యల నేపథ్యంలో పనులు నిలిచిపోయి ఖాళీగా ఉన్న నిర్మాణ కార్మికుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసింది. పర్యావరణ కార్యకర్త ఎంసీ మెహతా దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది.

**ఎక్కడికో మాయమై, మరో ఖాతాకు వెళ్లిపోకుండా చూడాలి**

పని లేకుండా ఉన్న కార్మికులను ముందుగా సరైన విధంగా గుర్తించి, వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేయాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక హెచ్చరిక చేసింది. కార్మికుల ఖాతాల్లో జమ చేసే డబ్బు ఎక్కడికో మాయమై, మరో ఖాతాకు వెళ్లిపోకుండా చూడాలని స్పష్టం చేసింది. దీనిపై ఢిల్లీ ప్రభుత్వం స్పందిస్తూ, మొత్తం 2.5 లక్షల నిర్మాణ కార్మికుల్లో ఇప్పటివరకు కేవలం 7,000 మందినే వెరిఫై చేయగలిగామని, వారి ఖాతాల్లో త్వరలోనే డబ్బు జమ చేస్తామని కోర్టుకు ఢిల్లీ ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సాలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి తెలిపారు. ఆంక్షల కారణంగా ఖాళీగా ఉన్న నిర్మాణ కార్మికులకు ప్రత్యామ్నాయ పని కల్పించేలా చూడాలని ఢిల్లీ ప్రభుత్వానికి సూచించింది న్యాయస్థానం.

### రెండింటినీ సమతుల్యం చేసే విధంగా

నర్సరీ నుంచి 5వ తరగతి వరకు పాఠశాలలు మూసివేయాలన్న ఢిల్లీ ప్రభుత్వ ఆదేశాలపై జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. శీతాకాల సెలవులు సమీపంలో ఉన్నందున, ఆ నిర్ణయంలో మార్పులు చేయాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. వాయి కాలుష్య సమస్యపై ప్రజల ఆరోగ్యం, కార్మికుల జీవనోపాధి రెండింటినీ సమతుల్యం చేసే విధంగా చర్యలు ఉండాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

### టోల్ ప్లాజాలను మూసివేయడంపై వారం లోపు

ఢిల్లీకి వచ్చే ప్రధాన ప్రవేశ ద్వారాల వద్ద ఉన్న టోల్ ప్లాజాల వల్ల రోజూ భారీగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయని కోర్టు గమనించింది. దీని వల్ల వాహనాల నుంచి వెలువడే కాలుష్యం మరింత పెరుగుతోందని పేర్కొంది. అందుకే ఈ టోల్ ప్లాజాల అంశంపై ఒక వారం లోపల నిర్ణయం తీసుకోవాలని ఎంసీడీకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. కాలుష్యం ఏటా పునరావృతమవుతున్న సమస్యగా మారిందని వ్యాఖ్యానించిన ధర్మాసనం, గాలి నాణ్యత నిర్వహణ కమిషన్ తమ దీర్ఘకాలిక వ్యూహాలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించింది.స్టబుల్ బర్నింగ్, పట్టణ రవాణా వ్యవస్థ, ట్రాఫిక్ నిర్వహణ వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంది. చిన్నచిన్న చర్యలతో సమస్య పరిష్కారం కాదని స్పష్టం చేసింది. ఎంసీ మెహతా పిటిషన్‌పై జనవరి 6న తదుపరి విచారణ జరుపుతామని కోర్టు తెలిపింది. ఏడాది పొడవునా కనీసం నెలకు రెండు సార్లు ఈ కేసును విచారించాల్సిందేనని స్పష్టం చేసింది. కాలుష్య సమస్యపై ప్రభుత్వాలు, సంస్థలు నిర్లక్ష్యం వీడాలని సుప్రీంకోర్టు మరోసారి హెచ్చరించినట్లైంది.మరోవైపు, ఇటీవల వాయు కాలుష్యం విషయంలో యోగా గురువు రాందేవ్ బాబా చేసిన సూచనలు నెట్టింట ఇంకా వైరల్ అవుతూనే ఉన్నాయి. ఓ టీవీ కార్యక్రమానికి హాజరైన రాందేవ్ బాబా యోగా గురించి మాట్లాడుతూ, ఎటువంటి వ్యాధులనైనా అధిగమించడానికి అది ఉపయోగపడుతుందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో దుమ్ముతో సహజంగానే కాలుష్యం ఏర్పడుతుందని పేర్కొన్నారు. శీతాకాలం వేళ ఢిల్లీలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని దీనిని ఎదుర్కోవడానికి అందరూ ఎయిర్ ప్యూరిఫైయర్ల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. కానీ, అవి విలాసం కోసం ధనవంతులు చేసే దుబారా ఖర్చులుగా అభివర్ణించారు. కాలుష్య సమస్యను ఎదుర్కోవడానికి ప్రజలు ఇళ్లకు కర్టెన్లు వేసుకోవాలని సూచించారు. ఇంట్లో కూర్చొని కపాలభాతి వంటి ప్రాణాయామాలు చేస్తే ఎటువంటి అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు.

## పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



**టి మీడియా, డిసెంబర్ 17 , కాచిగూడ:** పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎల్లవేళల అందుబాటులో ఉంటానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. కాచిగూడ డివిజన్‌లోని జమాల్‌బస్తీ, నింబోలి అడ్డా, మౌలానా ఆజాద్‌నగర్ తదితర బస్తీలలో బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, స్థానిక కార్పొరేటర్‌తో పలిసి పాదయాత్ర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బస్తీవాసులు కొన్ని రోజులుగా లోప్రెషర్ నీటి సమస్య తలెత్తుతుందని, స్పీడ్ బ్రేకర్లు, స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.నియోజకవర్గంలో పెండింగ్‌లోని ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ డివిజన్‌లోనైన డ్రైనేజీ, నీటి సమస్య వచ్చిన వెంటనే అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గంలోని డివిజన్‌లను అభివృద్ధిచేస్తూ, మౌలిక సదుపాయలు కల్పించేందుకు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.బస్తీలో ఉన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికై కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం కృష్ణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్‌యాదవ్, కన్నె రమేశ్‌యాదవ్, బి.కృష్ణాగౌడ్, సునీల్ బిడ్లాన్, ఓం ప్రకాశ్‌యాదవ్, ధాత్రిక్ నాగేందర్‌బాబ్జి, సుభాశ్ పటేల్, మహేశ్‌కుమార్, బబ్లూసింగ్, అంటో, అరవింద్, శ్రీకాంత్ ముదిరాజ్, పి.సతీశ్, భీంరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ వంటకాలంటే ఎంతో ఇష్టం

### గ్యారెత్ విన్ ఓవెన్



**టి మీడియా, డిసెంబర్ 17 , ఖైరతాబాద్ :** భారతదేశ వంటకాలతో పాటు వివిధ దేశాల వంటకాలను తాను ఎంతో ఇష్టంగా ఆస్వాదిస్తానని బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ విన్ ఓవెన్ అన్నారు. ఎర్రమంజిల్‌లోని రీజెన్సీ కాలేజ్ఆఫ్ హెూటల్‌మేనేజ్‌మెంట్‌లో విద్యార్థులు 'యూరోపియన్ గార్మెట్ గాలా విందు'ను ఏర్పాటు చేశారు.విందులో పాల్గొన్న గ్యారెత్ విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వంటకాలను రుచిచూసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రీజెన్సీ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ కుమార్ రెడ్డి, తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి నవీన్ నాగరాజ్, సభ్యులు రిజ్వాన్ అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై న్యాయ పోరాటం చేస్తాం

### స్పీకర్ తీర్పుపై మండిపడ్డ కేపీ వివేకానంద



**టి మీడియా, డిసెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో :** ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టివేయడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద మండిపడ్డారు. ట్రిబ్యునల్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించడంలో స్పీకర్ విఫలమయ్యాడని విమర్శించారు. ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటును తిరస్కరిస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ తీర్పు వెలువరించిన అనంతరం.. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి కేపీ వివేకానంద మాట్లాడారు. ఫిరాయింపులను అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి బాహాటంగా సమర్థించుకున్నారని గుర్తుచేశారు. సీఎం సమర్థింపులకు అనుగుణంగా ఇవాళ స్పీకర్ తీర్పునిచ్చారని మండిపడ్డారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కేపీ వివేకానంద అన్నారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు బాహాటంగానే కాంగ్రెస్‌లో ఉన్నారని తెలిపారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కోసం పనిచేశారని చెప్పారు. కాంగ్రెస్ ఫ్లెక్సీలు, పోస్టర్లలో ఫిరాయించిన ఎమ్మెల్యేల ఫొటోలు ఉన్నాయని తెలిపారు. స్పీకర్ తీర్పుపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనే ఇవాళ తీర్పు ఇచ్చారని కేపీ వివేకానంద తెలిపారు. మిగతా ఐదుగురు ఎమ్మెల్యేలపై అడిగితే స్పీకర్ నుంచి సమాధానం లేదని అన్నారు. న్యూఇయర్ వేడుకలు ఎక్కడ జరుపుకుంటారో నిర్ణయించుకోండి అని సుప్రీంకోర్టు తీవ్రంగా హెచ్చరించడంతో స్పీకర్ ఈ తీర్పును వెలువరించారని అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణను పొడిగిస్తే చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు హెచ్చరించిందని గుర్తుచేశారు. స్పీకర్ నోటీసులకు కడియం శ్రీహరి, దానం నాగేందర్ నుంచి ఎలాంటి జవాబు రాలేదని అన్నారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. స్పీకర్ జడ్జిమెంట్ కాపీని వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారని తెలిపారు. కానీ జడ్జిమెంట్ తయారైందా లేదా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. సుప్రీంకోర్టు గడువు రేపటితో ముగుస్తుందని తీర్పు ఇచ్చినట్లు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో ఉన్నామంటున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఆ 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోనే ఉన్నారని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ 10 మంది ఎమ్మెల్యేలు ఏ ముఖం పెట్టుకుని ప్రజల్లో తిరుగుతారని నిలదీశారు. తెలంగాణ స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టులో పరువు తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.



## తీగల వంతెన పనులు వెంటనే పూర్తి చేయాలి: ఆర్జేసి కృష్ణ

**టి మీడియా,డిసెంబర్ 17,ఖమ్మం:**
నగరంలోని త్రీటౌన్ ప్రాంతంలో గల కాల్వ ఒడ్డు మున్నేరు పై నిర్మిస్తున్న తీగల వంతెన పనులు వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండాల (ఆర్జేసీ)కృష్ణ డిమాండ్ చేశారు.పార్టీ త్రీ టౌన్ నాయకుల సమావేశం బుధవారం స్థానికంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు అయిన వంతెన నిర్మాణం నేటికీ పూర్తి కాకపోవడం శోచనీయం అన్నారు.దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వంతెన పూర్తి కాకపోవడంవల్ల బ్రిడ్జి పై రాకపోకలు సాగక వాహన చోదకులు చుట్టూ తిరిగి కరుణగిరి బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించాల్సి వస్తుందని తెలిపారు.దీంతో కరుణగిరి బ్రిడ్జి పై ట్రాఫిక్ జామ్ అయ్యి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని మండిపడ్డారు.అదేవిధంగా వరదలు తగ్గినా నేటికీ చెక్డ్యాం ను నిర్మించక పోవడం లోనే అధికారుల పనితీరు స్పష్టం అవుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే మున్నేరు పై ప్రత్యామ్నాయ మైన చెక్డ్యాం ను నిర్మించాలని డిమాండ్ చేశారు.లేనియెడల త్రీ టౌన్ బిఆర్ ఎస్ ఆద్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్ రావు,పార్టీ నాయకులు కనకం భద్రయ్య, రుద్రగాని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కబడ్డీ పోటీలో మోడల్ స్కూల్ ప్రథమం

**టి మీడియా డిసెంబర్ 17,నెల్లికుదురు:**మానుకోట జిల్లా నెల్లికుదురు మండల్ బ్లాక్ లెవెల్ కబడ్డీ పోటీలు మేరా యువభారత్ వరంగల్ ఆధ్వర్యంలో బుధవారం నెల్లికుదురులో నిర్వహించిన పోటీలలో స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి బ్రదర్ ప్రథమ స్థానంలో నిలిచి కాప్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ జి ఉపేందర్ రావు హర్షం వ్యక్తం చేసి మాట్లాడుతూ..నిజ జీవితంలో క్రీడలు మానసికంగా శారీరకంగా ధృడత్వాన్ని పెంపొందించడానికితోడ్పడతాయన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే భవిష్యత్తులో ముందడుగు వేస్తారన్నారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురయ్య, మేరా యువ భారత్ జిల్లా యూత్ కోఆర్డినేటర్ ధరావత్ రాజేందర్ నాయక్,అధ్యాపకులు కుటుంబరావు,సక్రం రాథోడ్,జ్యోతి,అంజూమ్ సుల్తానా, నవీన్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎండపల్లి మండలంలో నూతన సర్పంచ్‌ల గెలుపు

**మూడవ విడత ఎన్నికల ఫలితాలు వెల్లడి**

**టీ మీడియా, డిసెంబర్,ఎండపల్లి:** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జరిగిన మూడవ విడత పోలింగ్‌లో ఎండపల్లి మండలంలో పలు గ్రామ పంచాయతీలకు నూతన సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. యువత, మహిళలకు పెద్దపీట వేస్తూ ఓటర్లు ఇచ్చిన తీర్పుతో మండలంలో కొత్త నాయకత్వం సిద్ధమైంది. తాజాగా ఎన్నికైన సర్పంచ్‌ల వివరాలు కింద ఇవ్వబడ్డాయి.ఎ ఎండపల్లి ఎ మారం సునీత జెలందర్ రెడ్డి ఎఎ రాజారాంపల్లి ఎ సంఘ రమేష్ ఎ గుల్లకోట ఎ గొల్లపల్లి మల్లేష్ ఎచర్లపల్లి ఎ పాడిదం లావణ్య మొగిలి!కొత్తపేట ఎ జిరెడ్డి మహేందర్ రెడ్డిఎ ఉండేడ ఎ ఆవుల తిరుపతి ఎ పడకల్ ఎ బెద్దల ప్రవీణ్ ఎ అంబర్పేట్ ఎ దర్శనాల నరేష్ ఎగోడిషెలపేట్ ఎ కందికట్ల అమృత! ముంజంపల్లి ఎ సింగి రెడ్డి లింగారెడ్డి ఎపాతగూడూర్ ఎ జగదీశ్వర్ రెడ్డి ఎ మారేడిపల్లి ఎ బాలసాని శారద ఎఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం సర్పంచ్‌లుమాట్లాడుతూ... తమ గ్రామాలను ఆదర్శంగాతీర్చిదిద్దుతామని, సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరువ చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా,తాగునీరు, పారిశుద్ధ్యం,రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.
నగరం నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు నూతన సర్పంచ్‌లు సిద్ధమవుతున్నందున, రాబోయే ఐదేళ్లలో ఎండపల్లి మండలంలో స్థానిక పాలన కొత్తపుంతలు తొక్కే అవకాశం ఉంది.




## విద్యుత్ భద్రత వారోత్సవాల ర్యాలీ ..

**టీ.మీడియా,డిసెంబర్17,చింతూరు:**చింతూరు విద్యుత్ భద్రత వారోత్సవాలలో భాగంగా చింతూరు ఐటిడిఎ నుండి చింతూరు సెంటర్ వరకు విద్యుత్ ఉద్యోగులు వినియోగదారులు కలిసి ర్యాలీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చింతూరు ఐటిడిఎ పి ఓ శుభం నక్వాల్ జెండా ఊపి ప్రారంభించారు... ఈ కార్యక్రమంలో రంపచోడవరం డి ఇ బి.వెంకటరమణ చింతూరు ఏడీఈ, ఎ ఇ.విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం చింతూరు ఈ పి డి సి యల్ సబ్ డివిజన్ నందు సోలార్ పి యం సూర్యఘర్ రూఫ్ టాప్ కార్యక్రమంలో చింతూరు విద్యుత్ వినియోగదారులతో సోలార్ యొక్క ప్రాముఖ్యత మరియు సబ్సిడీ మరియు లోన్ లు ఎలా తీసుకోవాలి అనే అవగాహన కార్యక్రమం రంపచోడవరం డిఈ ఏర్పాటు చేసి నేరుగా బ్యాంకు మేనేజర్ లతో వినియోగదారులకు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతూరు యస్ బి ఐ బ్యాంక్ మేనేజర్.యూనియన్ బ్యాంకు మేనేజర్.సోలార్ వెన్డర్స్ .చింతూరు ఎ డి ఇ, ఎ ఈ, గణేష్.విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హవా

బహిష్కరించి నిరసనకు దిగిన కాంగ్రెస్ మద్దతు అభ్యర్థులురోడ్డుపై బైఠాయించిన కాంగ్రెస్ మద్దతు సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యులుఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి దొంగ ఓట్లు వేయించారని ఆరోపణవీడియో రికార్డింగ్ చేస్తూ మిగతా అభ్యర్థుల సమక్షంలో కౌంటింగ్
హనుమకొండ: వరికోల్‌లో భారీగా మోహరించిన పోలీసులు.

# షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా

### మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**టి మీడియా, డిసెంబర్ 17, మహబూబ్ నగర్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధీమాను వ్యక్తం చేశారు. బుధవారం మహబూబ్ నగర్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మహబూబ్ నగర్, హన్వాడ మండల బీఆర్ఎస్ సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఫైనాన్స్ కమిషన్ నుంచి రావాల్సిన రూ. 3,500 కోట్ల నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసి, రిజర్వేషన్లను 24 శాతం నుంచి 17 శాతానికి తగ్గించి హడావుడిగా ఎన్నికలు జరిపిందని ఆరోపించారు. ఫైనాన్స్ కమిషన్ నిధుల్లో 70 శాతం నేరుగా గ్రామ పంచాయతీలకే రావాలన్నారు. ఆ నిధులను ఆపే హక్కు ఎమ్మెల్యే, నాయకుడికిని లేదని చెప్పారు. సర్పంచ్ లకు సహాయం చేసేందుకు లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.రైతులు యూరియా కోసం చెప్పులను లైన్లలో పెట్టడం వల్ల ప్రభుత్వం పరువు పోతుందని ముఖ్యమంత్రి తెలివిగా 'యూరియా యాప్' తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. షాపులో దొరకని యూరియా యాప్‌లో దొరుకుతుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండేది ఇంకో రెండేళ్లే. మళ్ళీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. మీరు ఐదేళ్ల కోసం గెలిచారు, మిగిలిన సగం కాలం మన ప్రభుత్వంలోనే అభివృద్ధి పనులు చేసుకుంటారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు.

**గ్రామాల్లో పార్టీ బలంగా ఉంది :**

**ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

రానున్న ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు బీఆర్ఎస్ గెలుస్తుందని ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. పార్టీకి పట్టుకొమ్మలైన నాయకులు, కార్యకర్తలకు రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటదని వెల్లడించారు. పాలమూరు ప్రాజెక్ట్ కోసం కేసీఆర్ సమావేశం పెట్టి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నారని వివరించారు.ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, హన్వాడ మాజీ ఎంపీపీ బాలరాజు, మాజీ జడ్పీటీసీ నరేందర్, మహబూబ్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, పార్టీ హన్వాడ మండల అధ్యక్షులు కరుణాకర్ గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, రహమాన్ సీనియర్ నాయకులు కొండ లక్ష్మయ్య, శ్రీనివాసులు, చెన్నయ్య, అల్లావుద్దీన్, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపోరులో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

**- పలు చోట్ల ఘర్షణలు**



**టి మీడియా, డిసెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ పంచాయతీ ఎన్నికల మూడో దశ పోలింగ్ నేపథ్యంలో పలు చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఘర్షణలు జరిగాయి. ఖమ్మం జిల్లా టేకులపల్లి మండలం బద్దుతండాలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఓ వ్యక్తి తొలుత గుర్తింపు కార్డ్? లేకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లాడు. ఓటు వేసేందుకు అధికారులు నిరాకరించడంతో వెనుదిరిగాడు. ఆ తరువాత గుర్తింపు కార్డుతో మరోసారి అక్కడికి వచ్చాడు. ఈ క్రమంలో గమనించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూక్యా గంగారావు సదరు వ్యక్తి దొంగ ఓటు వేస్తున్నాడని ఆరోపించాడు. ఆగ్రహానికి గురై అతడిపై చేయిచేసుకున్నాడు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య జరిగిన వాగ్వాదం ఘర్షణకు దారి తీసింది. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. టేకులపల్లి సీఐ బత్తుల సత్య నారాయణ, ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో పోలీసులు పరిస్థితిని అ ద ు ఎ ు ల ి క తీసుకువచ్చారు.ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు : నల్గొండ జిల్లా డిండి మండలం శాంతిగూడెంలోనూ రెండు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు పరస్పరం దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఒకరికి గాయం అయింది. అతడిని ఆస్పత్రికి తరలించారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.సర్పంచ్ అభ్యర్థి వద్ద నగదు స్వాధీనం : కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్‌లో సర్పంచ్ అభ్యర్థి వద్ద పోలీసులు నగదు స్వాధీనం చేసుకన్నారు. స్థానిక పోలింగ్ కేంద్రం దగ్గరలో జనం గుమిగూడి ఉండటంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. సర్పంచ్ అభ్యర్థి వద్ద రూ.28,500 నగదును స్వాధీనం చేసుకున్నారు.



## కాల్పుల నిందితుడిపై 59 అభియోగాలు

**-15 హత్య కేసులు నమోదు**

**టి మీడియా, డిసెంబర్ 17, ఢిల్లీ బ్యూరో :** ఆస్ట్రేలియాలో బోండీ బీచ్?లో విచక్షణారహితంగా కాల్పులకు తెగపడిన నిందితుడు నవీద్ అక్రమ్‌పై సిడ్నీ పోలీసులు 59 నేరాల కింద అభియోగాలు మోపారు. ఇందులో 15 హత్య కేసులు ఉన్నట్టు పోలీసులు తెలిపారు.ఆదివారం బోండీ బీచ్‌లో నవీద్, అతడి తండ్రి సాజిద్ అక్రమ్ యూదులపై కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో పోలీసుల కాల్పుల్లో తండ్రి సాజిద్ మరణించాడు. అతని కుమారుడు నవీద్‌కు బుల్లెట్ గాయాలు కాగా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్న 24 ఏళ్ల నవీద్‌పై 59 అభియోగాలు మోపారు. వాటిలో మరణించిన ప్రతి బాధితుడికి సంబంధించి ఒక హత్య కేసుగా కింద 15, అలాగే గాయపడిన వారికి సంబంధించి 14 హత్యాయత్నం కేసులు ఉన్నాయి. అంతేకాకుండా ఒక ఉగ్రవాద చర్య కింద, భవనంలో పేలుడు పదార్థాలను అమర్చడం, తీవ్ర హాని కలిగించే ఉద్దేశంతో ఆయుధాలను వాడటం, ఉగ్రవాద చిహ్నాలను బహిరంగంగా ప్రదర్శించడం వంటి అభియోగాలు ఉన్నాయి. ప్రస్తుతం నిందితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు ధృవీకరించిన తర్వాతే ఈ అభియోగాలు మోపినట్లు పోలీసులు తెలిపారు.

# ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత

బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలని హైకోర్టు స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించింది. ఈ ఉత్తర్వులతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ నాయకులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**రెండు నెలల సమయం కావాలన్న స్పీకర్ కార్యాలయం**

విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ ఏడాది జులై 31వ తదీన ఆ పది మంది ఎమ్మెల్యేలపై వచ్చిన ఫిర్యాదులను మూడు నెలల్లో తేల్చాలని స్పీకర్‌ను ఆదేశించింది. దీంతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమర్ బీఆర్ఎస్ నాయకులు ఇచ్చిన ఫిర్యాదులపై విచారణ వేగవంతం చేశారు. నిర్దేశించిన మూడు నెలల గడువులోపు విచారణ పూర్తి చేయకపోవడంపై నవంబర్‌లో సుప్రీంకోర్టు మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కారంగా పరిగణిస్తున్నట్లు పేర్కొన్న సుప్రీంకోర్టు, త్వరగా నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. లేదంటే తీవ్ర పర్యవసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా స్పీకర్‌ను హెచ్చరించింది. నోటీసులు అందుకుని స్పందించిన 8 మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసేందుకు మరో రెండు నెలలు సమయం కావాలని స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంలోనే సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

**అభివృద్ధి పనుల కోసమే సమావేశం**

ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు చెంది ఇప్పటికే క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తయింది. ఆ ఎమ్మెల్యేలపై నిర్ణయం రిజర్వ్ చేసిన స్పీకర్ ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిల విషయంలో రెండు సార్లు నోటీసులు ఇచ్చినా వివరణ ఇవ్వకుండా మరింత సమయం కావాలని కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని తమ వాదనల్లో స్పష్టం చేశారు. ఇప్పటికీ తాము సాంకేతికంగా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని వెల్లడించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో అధికారికంగా చేరలేదని స్పీకర్‌కు వివరణ ఇచ్చారు. తమ నియోజకవర్గాల అభివృద్ధి పనుల కోసమే ముఖ్యమంత్రితో సమావేశమైనట్లు తెలిపారు.

## బుర్కా ధరించనందుకు భార్య, ఇద్దరు బిడ్డలను చంపి

దాంతో ఫరూఖ్‌ను తమదైన శైలిలో ప్రశ్నించగా నిజం ఒప్పుకున్నాడు. భార్యాబిడ్డలను తానే హత్యచేసి ఇంట్లోనే పాతిపెట్టానని చెప్పాడు. తన భార్య బురా? ధరించకుండా బయటికి వెళ్లి తన పరువు తీసిందని, అందుకే చంపేశానని చెప్పాడు.దాంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశాడు. పాతిపెట్టిన తల్లీకూతుళ్ల మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టానికి పంపించారు. నిందితుడు హత్యలకు ఉపయోగించిన తుపాకీని స్వాధీనం చేసుకున్నారు.

# ఎన్‌కౌంటర్.. కబడ్డీ ప్లేయర్

సెల్ఫీ పేరుతో అతడిని పక్కకు పిలిచి పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చిచంపారు. ఆపై అక్కడి నుంచి జారుకున్నారు.స్థానికులు హుటాహుటిన ఆ ప్లేయర్‌ను ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లుగా వైద్యులు ధృవీకరించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల్లో ఒకడు తారన్ తరన్ జిల్లా నౌషెరా పన్నూన్ వాసి అయిన హర్ప్రిందర్ అలియాస్ మిడ్డుగా గుర్తించారు. అతడి కోసం గాలిస్తుండగా ఎదురుపడి పోలీసులపైనే కాల్పులు జరిపాడు. దాంతో పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో అతడు తీవ్రంగా గాయపడ్డాడు.అనంతరం పోలీసులు మిడ్డును హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. కానీ అతడు అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు పోలీసులకు కూడా గాయాలయ్యాయి. ప్రస్తుతం వాళ్లిద్దరూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా పంజాబ్‌లోని కబడ్డీ టోర్నీలను నిర్వహించే ఆర్గనైజేషన్‌పై ఆధిపత్యం కోసం గ్యాంగ్‌స్టర్స్ మధ్య వార్‌లు జరుగుతున్నాయని పోలీసులు చెప్పారు.ఆ వార్‌లో భాగంగానే కబడ్డీ ప్లేయర్‌ల హత్యలు జరుగుతున్నాయని తెలిపారు. సోమవారం హత్యకు గురైన బాలచౌరియా గ్యాంగ్‌స్టర్ జగ్గూ భగవాన్‌పూరియాతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నట్లు అనుమానించిన ప్రత్యర్థి గ్యాంగ్‌లు ఈ హత్య చేయించాయి. గతంలో కూడా ఈ గ్యాంగ్‌స్టర్ మధ్య ఆధిపత్య పోరు కారణంగా ఇద్దరు కబడ్డీ ప్లేయర్‌లు హత్యలకు గురయ్యారు.

**హైదరాబాద్‌తో లింక్‌లు**

ఈ ఘటనలో మరణించిన నిందితుడు సాజిద్? మూలాలు హైదరాబాద్?లో ఉన్నట్లుగా తెలుస్తోంది. 1998లో ఉద్యోగ అన్వేషణలో భాగంగా ఆస్ట్రేలియా వలస వెళ్లి. అక్కడ యూరప్ సంతితికి చెందిన వెనెరా గ్రోసోనును వివాహం చేసుకుని స్థిరపడ్డారు. సాజిద్‌కు కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు. సాజిద్?కు ఇంకా భారతీయ పాస్?పోర్ట్ ఉంది. సాజిద్ స్థానికంగా పండ్ల దుకాణం నడుపుతుండగా, నవీద్ రెండు నెలల కిందటే ఉద్యోగం కోల్పోయినట్లు సమాచారం. ఇక గత 27 ఏళ్లలో సాజిద్ ఆరుసార్లు హైదరాబాద్‌కు వచ్చాడని, చివరిసారిగా 2022లో వచ్చినట్లు అధికారులు చెప్పారు. తొలుత కుటుంబం ఆస్తిపరమైన అంశాల వల్ల హైదరాబాద్‌లోని తన తల్లిదండ్రులను కలిసినట్లు తెలిపారు. తర్వాత భారత్‌కు వెళ్లకూడదని సాజిద్ నిర్ణయించికున్నట్లు పేర్కొన్నారు. తన తండ్రి మృతి చెందినా అతను హైదరాబాద్‌కు రాలేదని వివరించారు. సాజిద్‌కు ఉగ్రవాద భావజాలం ఉన్నట్లు తెలియదని అతని కుటుంబ సభ్యులు తెలిపినట్లు చెప్పారు. సాజిద్, అతని కుమారుడు నవీద్‌కు హైదరాబాద్‌లోని కుటుంబీకులతో ఎలాంటి సంబంధాలు లేవని అధికారులు వెల్లడించారు.

**ఫిలిప్పీన్స్‌లో ట్రైనింగ్**

ఈ ఏడాది నవంబరులో సాజిద్, అతడి కుమారుడు నవీద్ ఫిలిప్పీన్స్‌కు పర్యటించినట్లు దర్యాప్తులో తేలింది. అక్కడ తీవ్రవాద భావజాలం ఉన్న వ్యక్తులను కలిశారు. అక్కడే టెర్రరిస్టు తరహా శిక్షణ పొందారు. కాల్పుల జరపడం కోసం ట్రైనింగ్ తీసుకున్నారు. ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియాకు చెందిన టెర్రిస్టులతో సంబంధాలు అక్కడే ఏర్పడ్డాయి. కాగా సాజిద్, అతడి కుమారుడు నవీద్ వెళ్లిన దక్షిణ ఫిలిప్పీన్స్ ప్రాంతం తీవ్రవాద మనస్తత్వం ఉన్న మతాధిపతులు, ఇస్లామిక్ ఉగ్రవాద గ్రూపులకు కేంద్రంగా ఉంది. అక్కడి అనేక సాయుధ ఇస్లామిక్ సంస్థలు ఐసిస్?కు విధేయతగా ఉంటాయి. అక్కడ వీరు ట్రైనింగ్ తీసుకుని బోండీ బీచ్?లో కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది.యూదులు ఘనంగా జరుపుకొనే ఎనిమిది రోజుల పండుగ హనూకా. ఈ పండుగ డిసెంబర్ 14 నుంచి ప్రారంభమైంది. ఈ పండుగ సమయంలో యూదులు వందలాది మంది వచ్చి ప్రార్థనలు, వేడుకలు నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే హనూకా ప్రారంభానికి సూచికగా ఆదివారం బోండీ బీచ్‌లో 'చానుకా బై ద సీ' కార్యక్రమాన్ని నిర్వహించగా, దీనికి పెద్ద సంఖ్యలో యూదులు హాజరయ్యారు. వారు ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో నల్లటి ముసుగులు ధరించి సాజిద్, నవీద్ బోండీ పెవిలియన్ పక్కన ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకుని కాల్పులు జరిపారు. దీంతో వందలాది మంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు పెట్టారు. కాల్పుల్లో చనిపోయిన వారిలో చిన్నారితో పాటు ఓ పోలీసు అధికారి ఉన్నట్టు ఆస్ట్రేలియా ప్రభుత్వం తెలిపింది.

## తెలంగాణలో లింకు

విక్రయాలలో పెద్ద ఎత్తున కలుపుతున్నట్లు సమాచారం. దీనిని బట్టి చూస్తే రెండు తెలుగు రాష్ట్రాలలో ఎక్కడెక్కడ కళ్ళు విక్రయాలు జరుగుతున్నాయో వాటిపై నిఘా పెట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

## ప్రధాని మోడీకి

రాజధాని అమ్మాన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మోదీ మాట్లాడారు.వచ్చే ఐదేళ్లలో భారత్-జోర్డాన్ ద్వైపాక్షిక వాణిజ్య బంధం విలువ రెట్టింపై 500 కోట్ల డాలర్ల స్థాయికి చేరుకుంటుందని ఆశాభావం ప్రధాని మోదీ వ్యక్తంచేశారు. భారత ఆర్థిక పురోగతిలో పాలుపంచుకొని లబ్ధి పొందాల్సిందిగా జోర్డాన్ వాణిజ్య సంస్థలకు ఆయన ఆహ్వానం పలికారు. జోర్డాన్ రాజు అబ్దుల్లా-2తో కలిసి ద్వైపాక్షిక వాణిజ్య వేదికపై ప్రసంగించారు. యువరాజు హుసేన్‌తోపాటు జోర్డాన్ వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కేపీహెచ్‌బీ పరిధిలో విద్యార్థి ఆత్మహత్య



**టి మీడియా, డిసెంబర్ 17, హైదరాబాద్ బ్యూరో :**
నగరంలోని కేపీహెచ్‌బీపోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యచేసుకోవడం కలకలం రేపుతుంది. కళాశాలలో ర్యాగింగ్భరించలేక ఇగ్నైట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న శ్రీకేతన్ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించడం వెనుకు అనుమానాలు రేకెత్తుతున్నాయి . మృతుడి తండ్రి మాట్లాడుతూ కళాశాల సిబ్బంది జరిగిన ఘటనను చెప్పగానే కళాశాలకు బయలు దేరామని, తాము కళాశాలకు చేరకుండానే మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి ఎందుకు తరలించారని ప్రశ్నించారు. తన కుమారుడు ఆరు అడుగుల ఎత్తు ఉంటాడని కిటికికి ఉరివేసుకుని ఎలా ఆత్మహత్య చేసుకుంటాడని అనుమానం వ్యక్తం చేశారు.కళాశాలలో కుమారుడిని చేర్చినపుడు కేవలం 120 మంది మాత్రమే ఉన్నారని, సీనియర్స్ లేరని యాజమాన్యం చెప్పిందని అన్నారు. సీనియర్స్‌తో లేదా సహచరుల ర్యాగింగ్‌తో వేధింపులకు గురై చనిపోయాడో తేల్చాలని, తన కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాలేజ్ వద్ద విద్యార్థి కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి.




**టీ మీడియా డిసెంబర్ 17 పెబ్బేరు** :బుధవారంబాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు బుధవారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో మరియు బాలికల మహాత్మ జ్యోతిబాపూలే వసతి గృహంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి విద్యార్థులకు నాల్స (లీగల్ సర్వీసెస్ టు విక్టిమ్స్ ఆఫ్ యాసిడ్ ఎటాక్ ) స్కీమ్ 2016 గృహహింస నిరోధక చట్టం వరకట్న నిషేధ చట్టం బాల్య వివాహాల నిషేధ చట్టం ఫోక్సో చట్టం మరియు మోటార్ వాహనాల చట్టం పై అవగాహన కల్పించారు అదేవిధంగా కార్యక్రమంలో విద్యార్థులు బాల్యవివాహాలకు వ్యతిరేకంగా నాటికలను ప్రదర్శించారు పదవ తరగతి విద్యార్థులను ప్రణాళికను ఏర్పాటు చేసుకుని పరీక్షలకు చదవడం వలన మంచి మార్కులు సాధించవచ్చని సూచించారు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ కృష్ణయ్య కళాశాల ప్రధానోపాధ్యాయులు జై చంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఆంజనేయస్వామి వార్షికోత్సవం



**టీ మీడియా డిసెంబర్ 17, టేక్మాల్ ప్రతినిధి:**
టేక్మాల్ మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామి వార్షికోత్సవం లో పాల్గొన్న మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ సార్ గారు టెక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిమ్మ రమేష్ గారు మండల సీనియర్ నాయకులు మహాన్ కిషన్ గారు జోగిపేట్ మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్ గౌడ్ టేక్మాల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ భక్తుల కిషోర్ గారు కో ఆపరేటివ్ మాజీ డైరెక్టర్ ఆశిలి సాగర్ గారు సక్రు సర్పంచి గారు ఎల్లంపల్లి గ్రామ సర్పంచ్ గారు మరియు వార్డ్ మెంబర్లు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు యువకులు యువ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## ఓటేసిన ప్రభుత్వ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్



**టీ మీడియా, డిసెంబర్ 17 ఎండపల్లి :**తెలంగాణ ప్రభుత్వ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఎ పి పి) భూసారపు రాజేష్ గౌడ్ నిజామాబాద్ జిల్లా లో విధులు నిర్వహిస్తున్న రాజేష్, బుధవారం మూడవ విడత ఎలక్షన్ ల సందర్బంగా తన స్వగ్రామమైన ఎండపల్లిలో తమఓటుహక్కునువినియోగించుకున్నారు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను చాటిచెబుతూ, ఏపీపీ రాజేష్ గౌడ్ తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రానికి విచ్చేసి ఓటు వేశారు.కుటుంబ సభ్యుడితో కలిసి ఓటు వేయడానికి వచ్చిన రాజేష్ గౌడ్,తన సోదరుడు చక్రి గౌడ్ తో కలిసి పోలింగ్ కేంద్రంలో క్యూలో నిలబడి ఓటేశారు. ఒక ఉన్నతాధికారి తమ కుటుంబ సభ్యుడితో కలిసి ఓటు వేయడం,పౌర బాధ్యత పట్ల వారి నిబద్ధతనుతెలియజేస్తుంది.ఓటు వేసిన అనంతరం ఏపీపీ భూసారపు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ,ప్రతిఒక్కరూతమపవిత్రమైన ఓటుహక్కునుప్రశాంతవాతావరణంలో వినియోగించుకోవాలని ఈసందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.



## కంచిరావుపల్లి తాండ సర్పంచ్ గా బాలు నాయక్

**టీ మీడియా, డిసెంబర్ 17, పెబ్బేరు:** బుధవారం పెబ్బేరు మండలపరిధిలోని మూడవ విడత గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి కంచిరావుపల్లి తండా సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బాలు నాయక్ విజయం సాధించారు సమీప ప్రత్యర్థి లాలూ నాయక్ పై 117 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు పెబ్బేరు మండలంలో 20 గ్రామపంచాయతీలు ఉండగా మూడు ఏకగ్రీవం అయ్యాయి.



## క్రీడ కార్యక్రమాలు ప్రారంభం

**టీ మీడియా, డిసెంబర్ 17, మేడ్చల్** :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చిగా గిలాపూర్ లోని ఎస్.టి ఇగ్నేషియస్ హైస్కూల్ ప్రాంగణంలో సంస్కృతిక, క్రీడలు కార్యక్రమాలు ప్రారంభించారు, డిసెంబర్ 21 న జరగబోయే వార్షిక క్రీడా దినోత్సవ సందర్భంగా ఈ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. వార్షిక క్రీడా దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథి తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షులు వై. బాల షోరెడ్డివైస్ చైర్మన్ - హెచ్ఏఈఎస్,అతిథులురెవ. ఫాదర్ జి. ఆంథోనీ కార్యదర్శి హెచ్ఏఈఎస్,రెవ. ఫాదర్ పి. ఇన్నయ్య కోశాధికారి హెచ్ఏఈఎస్ విచ్చేస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది తెలిపారు